ప్రజాశక్తి

బుధవారం 29 నవంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ముమ్మరంగా వరికోతలు

దిగుబడులపై వర్షాభావం ప్రతికూల ప్రభావం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

డెల్టా ప్రాంతంలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. జూన్, జులైలో వెదపద్ధతిలో సాగు చేసిన భూముల్లో పంట చేతికి వచ్చింది. గత వారం నుంచి కోతలు ప్రారంభించారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 1.40 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఐదు లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రావాల్సి ఉండగా మూడు నుంచి మూడున్నర లక్షల టన్నులు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో వర్షాభావం, సకాలంలో నీరందని పరిస్థితుల వల్ల కొన్ని ప్రాంతాల్లో దిగుబడులు భారీగా తగ్గనున్నాయని తెలిసింది. అనువైన వాతావరణం ఉండటంతో రైతులు కోతలు ప్రారంభించారు. ఇప్పటికే వ్యవసాయ, అర్థగణాంక, ప్రణాళిక శాఖల అధికారులు పంట కోత ప్రయోగాలు చురుగ్గా నిర్వహిస్తున్నారు. పంటను కోసి నూర్చి అక్కక్కడికక్కడే తూకం వేసి ధాన్యం దిగుబడి అంచనాలను రూపొందిస్తున్నారు.

మండల కేంద్రమైన కాకుమానులో పంటకోత ప్రయోగం

డెల్టాలోని అన్ని మండలాల్లో ఈ ప్రయోగాలు జరుగుతున్నాయి. ఈ ప్రయోగాల్లో వచ్చిన సమాచారం ప్రకారం నీటి ఎద్దడి ఇబ్బంది లేని కొల్లిపర మండలంలోని పలు గ్రామాల్లో ఎకరాకు 40 బస్తాల దిగుబడి వస్తోందని అంచనా వేశారు. అయితే పొన్నూరు, కాకుమాను మండలాల్లో 25 నుంచి 30 బస్తాలు మాత్రమే దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. వర్షాభావం, సకాలంలో నీరందకపోవడం, చివరి భూముల్లో పంట ఎదుగుదలలో జాప్యం జరగడం తదితర కారణాల వల్ల ఖరీఫ్‌లో సగటు దిగుబడి కంటే తక్కువ రావచ్చునని అంచనా వేస్తున్నారు. తెనాలి రూరల్ మండలంలో దిగుబడి బాగా తక్కువగా వస్తుందని

2లో

సజావుగా ధాన్యం కొనుగోలు : జెసి

2లో

తెనాలిలో చేపట్టిన హెల్త్ క్లినిక్

ప్రాధాన్యతా భవనాలకు నిధుల లేమి

గ్రాంట్లు విడుదలలో జాప్యం - నిర్మాణాల కొనసాగింపుపై కాంట్రాక్టర్ల అనాసక్తి

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు, హెల్త్ క్లినికల్‌లు వంటి ప్రాధాన్యత భవనాలు నత్తనడకన సాగుతున్నాయి. నాలుగున్నరేళ్లుగా చేస్తున్నా ఇంత వరకూ 70 శాతమే పూర్తయ్యాయి. తాజాగా గ్రాంట్లు నిలిచిపోవటంతో భవనాల నిర్మాణాలు మరింత జాప్యమవుతున్నాయి. దీంతో క్షేత్ర స్థాయిలో నిర్మాణాలు చేపట్టిన చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. నిధుల్లేక, నిర్మాణాలు కొనసాగించలేక సతమతం అవుతున్నారు.

కొత్త గుంటూరు జిల్లాలో తొలుత 207 సచివాలయ భవనాలు, 151 రైతు భరోసా కేంద్రాలు, 164 హెల్త్ క్లినిక్‌లు మొత్తం 522 ప్రాధాన్యతా భవనాలు మంజూరయ్యాయి. అయితే కోర్టు కేసులు, నిధుల సమస్యతో ప్రారంభ దశలోనే కొన్నింటి నిర్మాణం నిలిపేశారు. బేస్‌మెంట్ లెవల్, అంతకంటే తక్కువ ప్రగతి ఉన్న నిర్మాణాలు 173 భవనాలు నిలిచిపోయాయి. వాటిలో సచివాలయాలు 31, ఆర్‌బికెలు 72, హెల్త్ క్లినిక్‌లు 70 ఉన్నాయి. నిలిచిన భవనాలు కాక మిగిలిన 349 భవనాల్లో ఎట్టకేలకు 241 భవనాలు పూర్తయ్యాయి. ఇంకా 108 భవనాలు పూర్తి కావాల్సి ఉంది. అయితే కేంద్రం నుండి ఆయా భవనాలకు రావాల్సిన గ్రాంట్లు నిలిచిపోవటంతో నిర్మాణాలు ముందుకు సాగట్లేదు.

సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులతో చేపట్టారు. దీనిగాను

2లో

వార్తలు లోపలి పేజీల్లో

గుంటూరులో నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

నరసరావుపేటలో నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్ తదితరులు

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

ఆత్మహత్యాయత్నం చేసిన కౌలురైతు మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మండలంలోని అబ్బూరుకు చెందిన కౌలురైతు ఆత్మహత్యాయత్నం చేయగా సోమవారం మృతి చెందాడు. దీనిపై పోలీసుల వివరాల ప్రకారం.. అబ్బూరుకు చెందిన పల్లపు జీవరత్నం (52) నలుగురు రైతుల నుండి ఏడెకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి సాగు చేపట్టాడు. పైరుకు తెగుళ్ల సోకడంతో తీవ్రంగా నష్టపోయాడు.

2లో

విజయవాడలో రెండ్రోజులపాటు జరిగిన రైతు, కార్మిక మహాధర్నాలో గుంటూరు ఛానల్ పొడిగింపు సమస్యను తెలియచేస్తున్న రైతు సంఘాలు నాయకులు

చతుర్థ వర్ధంతి

మాకు విద్యాబుద్దులు నేర్పించి,
సమాజంలో సంస్కారవంతులుగా తీర్చిదిద్ది,
ఉపాధ్యాయునిగా వేలాది మంది
విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు
బాటలు వేసి, ఐక్యఉపాధ్యాయ
సంఘం విస్తృతికి అవిరళ కృషి
సల్పిన మీరు భౌతికంగా
దూరమైనా ఎప్పటికీ
మాకు ఆదర్శప్రాయులే....
అశ్రునయనాలతో
అరుణాంజలి ఘటిస్తూ....

కీ॥శే॥ రావిపాటి వెంకటేశ్వర్లు గారు

జననం : 1-7-1933 మరణం : 29-11-2019

రిటైర్డ్ హిందీ మాస్టర్ లూథరన్ హైస్కూల్ - యడ్లపాడు

భార్య: రావిపాటి అచ్చమ్మ

మనుమలు - మనుమరాళ్ళు
రావిపాటి చైతన్య - మన్విత
రావిపాటి కోటేశ్వరరావు - లావణ్య
రావిపాటి మనోజ్ - జాహ్నవి
రావిపాటి ధీరజ్
మునిమనుమడు రావిపాటి అవ్యాన్‌రామ్
ముని మనుమరాలు రావిపాటి అష్వి

కుమారులు - కోడళ్ళు
రావిపాటి అజయ్ కుమార్ - అరుణ
రావిపాటి విజయనారాయణరావు - మాధవి
లింగారావుపాలెం,
యడ్లపాడు మండలం

రైతులకు భూ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - పిడుగురాళ్ల : తమది రైతు ప్రభుత్వమని, రైతులకు నిత్యం తోడుగా ఉంటామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కామేపల్లిలో ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు భూపట్టాలను ఆయన పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 146 మంది రైతులకు సుమారుగా 102.06 ఎకరాల భూమికి సంబంధించి పట్టాలిచ్చామన్నారు. ఇవి చాలా విలువైన భూములని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరానికి చెందిన రైతులుకు భూ పట్టాలను ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రమాకాంత్‌రెడ్డి, తహశీల్దార్ చక్రవర్తి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన కౌలురైతు మృతి

(మొదటి పేజీ తరువాయి)

రూ.7 లక్షల వరకూ అప్పులయ్యాయి. వీటిని తీర్చేమార్గం తోచక తీవ్ర మనస్థాపానికి గురైన జీవరత్నం ఆదివారం గ్రామంలోని సబ్‌స్టేషన్ వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు కుటుంబీకులు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఇదిలా ఉండగా జీవరత్నం సమీప గ్రామాలకు వెళ్లి ఎండు చేపలు విక్రయిస్తుంటాడని గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కాగా ఏడాదిన్నర కిందట రెండో కుమారుడు గుండెపోటుతో మృతి చెందాడు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఓట్ల తొలగింపునకు నోటీసులు ఎలా ఇచ్చారు? : జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానికంగా ఉంటున్న వారి ఓట్లను తొలగించేందుకు అధికారులు నోటీసులు ఇవ్వడం పై పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి సానుభూతిపరుల తొలగించేందుకు టార్గెట్ చేసి వైసిపి వ్యవహరిస్తున్నారని శావల్యాపురం తహశీల్దార్‌ను మంగళవారం కలిసి ఫిర్యాదు చేశారు. మండలంలోని కొత్తలూరులో సుమారు 20 మంది టిడిపి సానుభూతిపరుల ఓటు ఎందుకు తొలగించకూడదో చెప్పాలంటూ నోటీసులు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. అనేక గ్రామాల్లో వందల సంఖ్యలో ఇలా ఓట్ల తొలగింపుకు నోటీసులు పంపించారని, దీనిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఓటమి భయంతో వాలంటీర్లను అడ్డం పెట్టుకుని వైసిపి నాయకులు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపునకు పూనుకున్నారని మండిపడ్డారు. ఈ తంతులో ప్రభుత్వ ప్రమేయం ఉందని, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంతా నడిపిస్తున్నారని, వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఐప్యాక్ సంస్థకు చేర్చారని ఆరోపించారు. ఎన్నికలకు ఇంకా మూడునెలలే ఉన్నందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే యుద్ధప్రాతిపదికన దొంగఓట్ల తొలగించాలని కోరారు. అర్హతతున్న వారికి ఓటు హక్కు ఇవ్వాలని, ఫారం 7 ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో జరగాలని అన్నారు. వాలంటీర్లను, గ్రామ సచివాలయ వ్యవస్థలను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలన్నారు. జగన్‌ను మరలా ఎందుకు ఎన్నుకోవాలనే కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొనకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల్ని ఎన్నికల విధుల్లో నియమించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, నాయకులు పాల్గొన్నారు.

సజావుగా ధాన్యం కొనుగోలు : జెసి

ప్రజాశక్తి-గుంటూరు

ఖరీఫ్ సీజన్‌లో సాగైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే ప్రక్రియ సజావుగా కొనసాగేలా పౌరసరఫరాల సంస్థ, వ్యవసాయశాఖ, సహకార మార్కెటింగ్ సొసైటీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పటిష్ట ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. ధాన్యం కొనుగోలుపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన శిక్షణలో జెసి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో లక్షా 38 వేల 635 ఎకరాల్లో వరి సాగు చేశారని, సుమారు మూడు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ధాన్యం 75 కిలోల బస్తాకు కామన్ రకానికి రూ.1637.25లు, గ్రేడ్ 'ఎ' కు రూ.1652.25లు మద్దతు ధర ప్రకటించిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు ప్రారంభమైనందున డిసెంబరు మొదటి వారం నుంచే ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ఇప్పటికే అన్ని ముందస్తు ఏర్పాట్లను సిద్ధం చేశామని చెప్పారు. 163 రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఖరీఫ్‌లో వరి సాగు చేస్తున్నట్లు గుర్తించి, వీటిని 65 క్లస్టర్లకు మ్యాపింగ్ చేశామని తెలిపారు. ధాన్యాన్ని కళ్లం వద్ద నుంచే కొనుగోలు చేసి ఆర్‌బికెల వద్ద రైతుకు ఎఫ్‌పీఓ అందించి, ధాన్యంను మిల్లుకు తరలిస్తారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకు బహిరంగ మార్కెట్లలో రైతులు ధాన్యంను అమ్ముకోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ- క్రాప్‌లో నమోదైన వివరాల ప్రకారం రైతు పొలం వద్దే వ్యవసాయ సహాయకులు ధాన్యం కొనుగోలు షెడ్యూల్ కూపన్‌ను రైతుకు అందిస్తారని, దాని ప్రకారం టెక్నికల్ అసిస్టెంట్ ధాన్యం శాంపిల్స్ సేకరించి, ఎఫ్ఏక్యూ పరీక్షలు నిర్వహించి యాప్‌లో నమోదు చేస్తారని వివరించారు. కార్యక్రమంలో తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, డిప్యూటీ కలెక్టర్ స్వాతి, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి పి.శ్రీఖర్, డిఎఒ ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు జి.లక్ష్మీ, జిల్లా పౌరసరఫరాల అధికారి కోమలి పద్మ పాల్గొన్నారు.

దాడిని ఖండిస్తూ వైద్యుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

రోగి మృతి నేపథ్యంలో స్థానిక అనన్య వైదశాల సిబ్బందిపై దాడి చేసిన విషయం తెలిసిందే. దీన్ని ఖండిస్తూ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు మంగళవారం బంద్ పాటించాయి. 'సేవ్ డాక్టర్స్ - సేవ్ జస్టిస్' నినాదంతో పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. అనంతరం డీఎస్పీ బి.ఆదినారాయణను కలిసి వినతిపత్రం ఇచ్చారు. వైద్యులను భయభ్రాంతులకు గురి చేసేలా రోగి బంధువులు వ్యవహరిస్తే తాము వైద్యమెలా చేస్తామని ఆవేదన వెలిబుచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు గజ్జల నాగభూషణరెడ్డి, శారదారెడ్డి, నాగరాజారెడ్డి, జి.శ్రీధర్, ఫణి ప్రశాంతి, గిరిజ, అరుణకుమారి, కనగాల రాజేష్, లాబ్ టెక్నీషియన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొండిగా వ్యవహరిస్తున్న లీజుదారు

పెన్షనర్ల ఆగ్రహం - 14వ రోజుకు ధర్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

తమ భవనాన్ని అక్రమ లీజుతో ఆక్రమించి వ్యాపారం చేస్తున్న పయనీర్ ఆటో మొబైల్స్ యాజమాన్యం తక్షణమే ఖాళీ చేయాలని పెన్షనర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు చేపట్టిన ధర్నా మంగళవారానికి 14వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాము రెండు వారాలుగా ధర్నా చేస్తున్నా షాపు నిర్వాహకులు జవ్వాజి సాంబశివరావు మొండిగా వ్యవహరించడం దారుణమన్నారు. ఆయన చర్యలను ప్రజలు, ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని కోరారు. జవ్వాజి సాంబశివరావు ధోరణిని తాము ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఆయన చర్యలను ఎండగడతామని చెప్పారు. ధర్నాలో ప్రతాపరెడ్డి, రామారావు, శృంగారం, ఎ.ప్రభుదాస్, రామకోటయ్య, పోతులూరయ్య, చంద్రయ్య, కెబిఆర్‌జె ప్రసాద్, రమాదేవి, నాయుడు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముమ్మరంగా వరికోతలు

(మొదటి పేజీ తరువాయి)

చెబుతున్నారు. ఖాజీపేట, హనుమాన్‌పాలెం గ్రామాల్లో నీరందక పంట దెబ్బతింది. నీటి ఎద్దడి అధికంగా ఉన్న పెదనందిపాడు, చేబ్రోలు, పెదకాకాని, వట్టిచెరుకూరు తదితర ప్రాంతాల్లో దిగుబడి బాగా తగ్గుతుందని చెబుతున్నారు. అయితే రైతులు కోసి కుప్పలు వేస్తున్నారు. ఎక్కువ మంది రైతులు ఇప్పటికిప్పుడే నూర్పిడి చేయకుండా పొలాల్లో కుప్పలు వేస్తున్నారు.

వరికోతలు కోసిన వెంటనే రెండో పంటగా చాలా మంది మినుము, పెసర, శనగ సాగుకు ఉద్యుక్తులు వుతున్నారు. నీటి ఎద్దడిలేని ప్రాంతాల్లో జొన్న, మొక్కజొన్న సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. రెండో పంటగా జొన్న,మొక్కజొన్నకు నీరు ఇవ్వలేమని అధికారులు ప్రకటించారు. అయినా అవకాశం మేరకు ఈ పంటలు సాగు చేసేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. కాలువ చివరి భూములకు నీరందకపోవడం, అక్టోబరు నెల మొత్తం వర్షంలేకపోవడం వల్ల చాలా మండలాల్లో వరిపైరు బెట్టకు రావడం వల్ల రెండో పంట కేవలం అపరాలే సాగు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. నవంబరులో ఆడపాదడపాగా కురిసిన వర్షాలతో కొన్ని మండలాల్లో వర్షాభావం తాత్కాలికంగా తగ్గినా రెండోపంటకు జనవరిలో నీరు ఇవ్వాలంటే ఇబ్బంది వస్తుందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు వచ్చే వారంనుంచి ధాన్యం కొనుగోలుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కనీస మద్దతు ధర గతేడాది కంటే స్వల్పంగా పెరిగింది. గతేడాది 75 కేజీల బస్తాకు గ్రేడ్ 'ఏ' కు రూ.1545 ఉండగా ఈ ఏడాది 75 కిలోల బస్తా 1652.25 మద్దతు ధరగా నిర్ణయించారు.

ప్రాధాన్యతా భవనాలకు నిధుల లేమి

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయాలకు ఒక్కొక్క యూనిట్‌కు రూ.40 లక్షల నుండి రూ.43 లక్షల వరకూ ఇస్తుంది. ఆర్‌బికెలకు రూ.21.8 లక్షల నుండి ఇటీవల కొత్తగా మంజూరు చేసే వాటికి రూ.23.94 లక్షలకు పెంచారు. హెల్త్ క్లినిక్‌లకు నేషనల్ హెల్త్ మిషన్ రూ.12 లక్షలు, ఉపాధి హామీ ద్వారా రూ.8.75 లక్షలిస్తారు. నిర్మాణాలకు సంబంధించి గుత్తేదారులకు వారానికి, పది రోజులకు నిధులు విడుదలవుతాయి. ప్రారంభంలో మొదటి రెండేళ్లు భవనాలకు స్థలాలు సేకరణ, అనుమతులు మంజూరుతో కాలం గడిచింది. తర్వాత చేపట్టిన నిర్మాణాలకు నిధులు సకాలంలో రాకపోవటంతో నత్త నడకన సాగుతున్నాయి. తాజాగా గత మూడు నెలల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల కాలేదు. జిల్లాకు ఎన్‌హెచ్‌ఎం గ్రాంట్లు రూ.కోటి, ఉపాధి హామీ గ్రాంట్లు దాదాపు రూ.కోటి పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. దీంతో కాంట్రాక్టర్లు పనులు కొనసాగించటానికి ఆసక్తి చూపట్లేదు. నిర్మాణాలు పూర్తి చేసినా, ఈలోగా ఎన్నికల కోడ్ వస్తే బిల్లులు సకాలంలో వస్తాయో రావోనని ఆందోళన చెందుతున్నారు.

త్వరితగతిన పూర్తి చేయటానికి చర్యలు

జి.బ్రహ్మయ్య, పంచాయితీరాజ్ ఎస్ఇ

ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 70శాతంపైగా భవనాలు నిర్మాణం పూర్తి చేసి, ప్రభుత్వానికి అప్పజెప్పాం. మిగిలిన వాటిని పూర్తి చేయటానికి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నాం. డిసెంబర్ నెలాఖరుకు ఆర్‌బికెలు, హెల్త్ క్లినిక్‌లు, జనవరి 13కు సచివాలయాల భవనాలు పూర్తి చేయాలని లక్ష్యంగా కృషి చేస్తున్నాం.

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి - పెదకూరపాడు

పిల్లల ఎదుగుదలకు పెద్దలు తల్లిదండ్రులు సహకరించాలని బేటి బచావో జిల్లా కో-ఆర్డినేటర్ తిరుపతిరావు అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లూరులో అంగన్వాడీ టీచర్లకు, మహిళా పోలీసులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిస్టర్, తాళ్లూరు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు, పల్నాడు 3
బుధవారం 29 నవంబర్ 2023

స్ఫూర్తి ప్రదాత జ్యోతిబా పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

స్ఫూర్తి ప్రదాతలైన అతి కొద్ది మంది మహానుభావుల్లో మహాత్మా జ్యోతిబా ఫూలే అగ్రగణ్యుడని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జ్యోతి బాపూలే 113వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక జిఎంసి అతిధిగృహం వద్ద వున్న పూలే విగ్రహానికి కలెక్టర్ వేణు గోపాల్‌రెడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, కష్ణబలిజ , పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవాని, ఎపి టిడ్కో డైరెక్టర్ కానూరి నాగేశ్వరి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన జ్యోతిబా పూలే చిన్న తనంలోనే తల్లి మరణించడంతో అనేక సమస్యలు ఎదుర్కొని గొప్ప వ్యక్తిగా నిలబడ్డారన్నారు. అప్పటి సామాజిక రుగ్మతలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆనాటి సామాజిక పరిస్థితుల నేపధ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి పూలే అన్నారు. దేశ చరిత్రలోనే సామాజిక సంస్కరణలకు పూలే ఆద్యుడు అన్నారు. ఫూలే ఆశయాలు భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూధనరావు , బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : సామాజిక సంస్కరణలకు ఆద్యుడైన జ్యోతిబా పూలే గొప్ప ఆదర్శవాది అని బీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక హిందూ కాలేజి సెంటర్‌లో పూలే విగ్రహానికి ఆయన 133 వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘాల జెఎసి రాష్ట్ర నాయకులు టి.నరసింహారావు, ఫోక్స్ ఫౌండేషన్ అధినేత వేముల కొండలరావు, నాయకులు కోటేశ్వరరావు, పాల్గొన్నారు.



ప్రజాశక్తి - ఎఎన్‌యు : మహాత్మా జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి సందర్భముగా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టిటి , రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ తదితరులు పూల మాలతో మహాత్మా జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే సంస్కరణలను విద్యార్థులకు, పరిశోధకులకు వివరించారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రాన్ని విసి ఆచార్య రాజశేఖర్ పట్టేటి నూతన భవనంలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఆచార్య ప్రమీలా రాణి, ఆచార్య ఇ. శ్రీనివాస రెడ్డి, ఆచార్య జాన్ సన్, ఆచార్య వెంకటేశ్వర్లు, ఆచార్య బి. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో పూలే చిత్రపటానికి వైఎస్ఆర్సిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి చేనేత భాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, వైసిపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మలవరపు సుధా రాణి, కిషోర్, ఎండి ఫిరోజ్, బి నర్సయ్య తదితరులు పాల్గొ న్నారు.

ప్రజాశక్తి - తెనాలి : స్థానిక దేవి చౌక్ లోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కార్యాలయంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి లో 500 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. తొలిత జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగరాజు, సిపిఎం నాయకులు కె. బాబు ప్రసాద్, న్యూమాంక్స్ అకాడమీ మాస్టర్ జానీ, బి తిరుపతిరావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ శివకృష్ణ, ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, సభ్యులు శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల: సంఘసంస్కర్త సామాజిక విప్లవ కారుడు కుల వివక్ష నిర్మూలన కోసం సమాజంలో మార్పు కోసం నిరంతరం కషిచేసిన జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణీ అని అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో డి వీరయ్య దానబోయిన వెంకటేశ్వరరావు ధర్మా రత్నం ఏసు పాదం రత్నం సుభాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్ : సామాజిక ఉద్యమకారుడు, విద్యావేత్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పొన్నూరులో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాజర్ ఆధ్వర్యంలో జి బి సి రోడ్డు లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మొల్ల కరీం, గేరా. సుబ్బయ్య,షేక్ సుల్తాన్,నాగరాజు, మౌలాలి పాల్గొన్నారు.

అక్కినేని ప్రతిభా పురస్కారానికి అయినాల ఎంపిక

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన కవి, విశ్రాంత ఉపాధ్యాయులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అక్కినేని ప్రతిభా పురస్కా రానికి ఎంపిక య్యారు. యువ కళావాహిని నిర్వహణలో అక్కినేని నాటక కళా పరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు సారధ్యంలో డిసెంబర్ 1న గుంటూరు అన్నమయ్య కళావేదికలో నిర్వహించే అక్కినేని శతజయంతి ఉత్సవాలలో అక్కినేని ప్రతిభా పురస్కారాల ప్రధానో త్సవం జరగనుంది. పురస్కారాలకు నిర్వాహకులు ఎంపిక చేసిన వారిలో అయినాలకు స్థానం లభించింది. ఈ మేరకు నిర్వాహక కమిటీ పంపిన ఆహ్వాన పత్రాన్ని మంగళవారం అందుకున్నట్లు అయినాల తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు సాహితి ప్రియులు ఆయనను అభినందించారు.

స్వాతి వీక్లీపై విచారణ వేగవంతం చేయాలి

అశ్లీలతా ప్రతిఘటన వేదిక అధ్యక్షులు ఈదర గోపిచంద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వారం వారం మహిళల అసభ్య చిత్రీకరణలతో వస్తున్న స్వాతి వీక్లీపై నరసరావుపేటలో తాను, సత్తెనపల్లిలో ఐద్వా నాయకులు గద్దె ఉమశ్రీ ఫిర్యాదులు మేరకు నమోదైన 2 క్రిమినల్ కేసుల విచారణలను వేగవంతం చేయాలని అశ్లీలతా ప్రతిఘటన వేదిక అధ్యక్షులు ఈదర గోపిచంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. తన ఫిర్యాదు మేరకు ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి సత్తెనపల్లి డీఎస్పీ కి కేసు వారం రోజులలో పరిష్కరించాలని ఆదేశించారని గోపిచంద్ తెలిపారు. కేసుల విచారణలో తీవ్ర జాప్యం జరుగుతోందని, సత్తెనపల్లిలో ఇంతవరకు ప్రాథమిక విచారణే జరగలేదని, నరసరావుపేట 1వ పట్టణ పోలీసు స్టేషన్ లో చార్జిషీట్ వేసినప్పటికీ సమన్లు దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. మహిళల అస్లీలత మరియు సెక్స్ విషయాలు ప్రచురించే స్వాతి వార పుస్తకాలు గ్రంథాలయాలలో కూడా ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి ఇటువంటి ప్రచురణలపై త్వరితగతిన నిషేధం విధించాల్సిన అవసరం ఉందన్నారు.

తూర్పు టిడిపిలో మరోసారి ఘర్షణ

లోకేష్ సూచనల మేరకు పర్యటనలు : ముజీద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని టిడిపిలో రెండు వర్గాల మధ్య మంగళవారంకూడా ఘర్షణ జరిగింది. సోమవారం ఇదే నియోజకవర్గంలో మాలకొండయ్యనగర్‌లో ఘర్షణ జరగ్గా టిడిపి జిల్లా నాయకులు ఎవ్వరూ పట్టించుకోలేదు. మంగళవారం 10 డివిజన్‌లోని ఆలీనగర్‌లో పర్యటిస్తున్న టిడిపి నాయకులు సయ్యద్ ముజీద్‌ను టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి నశీర్ అహ్మద్ వర్గం అడ్డుకుంది. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగుతుండటంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి చెదరగొట్టారు. ఆలీనగర్ ప్రాంతంలో టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో బాబు ష్యూరిటి, భవిష్యత్తు గ్యారంటీ పేరుతో ప్రచారం నిర్వహించేందుకు వెళ్లిన ముజీబ్‌ను, ఆయన వర్గీయులను నశీర్ అహ్మద్ వర్గం అడ్డుకుంది. దీనిపై ముజీబ్ మండిపడ్డారు. అంతకు ముందు ముజీబ్ విలేకరులతో మాట్లాడుతూ తాను పార్టీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నానని తెలిపారు. ఎవరికి వ్యతిరేకంగా పనిచేయకపోయినా ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. నారా లోకేష్, అచ్చెన్నాయుడు సూచనల మేరకు తాను నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని తెలిపారు. తాను పార్టీ ప్రొటోకాల్ ఉల్లంఘించలేదన్నారు. సోమవారం తనను కొంత మంది నాయకులు అడ్డుకున్నారని వారు మద్యం సేవించి తనపై దాడికి ప్రయత్నించారని తెలిపారు. గతంలో గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న కార్పొరేటర్ ప్రభాకర్ తనను అడ్డుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ముజీద్ వెంట నగర ఉపాధ్యక్షుడు సయ్యద్ ఫిరోజ్ గారు , ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ షబ్బీర్ క్లస్టర్ సతీష్ గౌడ్,జనసేన నాయకులు దార్లమహేష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణ నివాసి బిట్రగుంట జగన్‌మోహన్‌రావు ఉరఫ్ జగన్ భార్య శారద అనే నేను ది.15-11-2023 మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయములో రాజుపాలెం వెళ్ళుటకు సత్తెనపల్లి తాలుకా సెంటరులో మాచర్ల బస్సు ఎక్కినాను. నేను రాజుపాలెం బస్సుస్టాప్‌లో బస్సు దిగేటప్పుడు నా ఇంటికి సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంటు ఉన్న బ్యాగ్ కనపడలేదు. ఈ డాక్యుమెంట్ ఎవరికన్నా దొరికితే ఇవ్వమని ఈ ప్రకటన ద్వారా కోరుచున్నాను. గుంటూరులో నేను 2021 సంవత్సరములో డాబా ఇల్లు కొనుగోలు చేసినాను. ఆ ఇంటికి సంబంధించి విక్రయ దస్తావేజు నెంబరు 4521/2021 ఒరిజినల్ దస్తావేజు పోయినది.

తమ విధేయురాలు,
బి.శారద.

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు, కొత్తగూడెం
హెచ్ఎంఓపి నెం. 138/2023

బిట్వీన్ :
కంద్రాతి శ్రీనివాసరావు ... పిటీషనర్
మరియు
కంద్రాతి దుర్గ మహాలక్ష్మి .... రెస్పాండెంట్
టు :
1. కంద్రాతి దుర్గ మహాలక్ష్మి, భర్త : శ్రీనివాసరావు, వయస్సు 31 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం : కేరాఫ్ గట్టం శివయ్య, ఇంటి నెం. 13-2/9, నియర్ యోగయ్యస్వామి గుడి, నరసరావుపేట, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా!

పైన పేర్కొన్న కేసులో పిటీషనర్, రెస్పాండెంట్ అయిన మీపై విడాకుల కొరకు కేసు వేసియున్నారు. అట్టి కేసులో మీకు పలుమార్లు మీ హాజరు నిమిత్తం నోటీసులు పంపించినారు. అట్టి నోటీసులను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. సదరు కేసు పైన పేర్కొన్న కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 14-12-2023న ఉదయం 10-30 గం.లకు వాయిదా వేసియున్నారు. అట్టి వాయిదారోజున మీరు స్వయంగా గానీ, మీ తరఫున వకీలు గారు కానీ హాజరు కావలయును. మీరు హాజరు అయి మీ యొక్క జవాబును దాఖలా పరచు కోవలయును. మీరు హాజరు కాని యెడల మీపరోక్షముగా కేసును తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

కొత్తగూడెం
ది.28-11-2023

ఇట్లు
యం.కిరణ్‌కుమార్,
యం.డి.ఆసిమ్,
కె.వి.అభిలాష్,
న్యాయవాదులు, కొత్తగూడెం.
సెల్ : 9885656767

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE. NARASARAOPET.
EP:96/2018 IN OS.NO:492/2015.

Between:-
Pattan Khasim Khan. ... Petitioner/D.H.R
AND
Moghal Hassan saheb (died)and Other's.... ...... Respondents/J.D.R
TO,
R2) Moghal Madar Bi w/o late Hassan saheb aged about 68yrs.
R4) Moghal meera w/o late Masthan, aged 38yrs.
R5) Moghal shaan S/o late Masthan, aged 20yrs.
R6) Moghal Taj S/o late Masthan, aged 17yrs.being minor rep by his mother, 4th respondent/J.D.R (4)
All are R/o vanikunta village, Ipur Mandal, Palnadu Dist.

పిటీషనర్ మీపై కేసు పరిష్కార నిమిత్తం కేసు దాఖలు చేసి ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా ఆర్డర్ వేసి ఉన్నారు. ది. 8-12-2023వ తేదీన వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం మీరు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ ఉదయం 10:30 ని.లకు కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా.. ది.8-12-2023.

ఇట్లు
డి.మల్లారెడ్డి,
డి.చిన్నపరెడ్డి,
న్యాయవాదులు,
నరసరావుపేట,పల్నాడు జిల్లా.

నోటీసు ప్రకటన
నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
డేటార్ ఐ.పి.నెం.80/2023

బిట్వీన్:
అర్వపల్లి వెంకట సీతారామాంజనేయులు ...పిటీషనరు
వర్సెస్
1.బి.వి.రామ మోహనరావు 2.పి.డి.వి.యస్.కె.కిషోర్
3.పి.పూర్ణచంద్రరావు 4.పి.సత్యనారాయణ
5.యస్.శ్రీనివాసరావు 6.ఆర్.యస్.శ్రీనివాస్
7.సి.హెచ్.పుణ్య శేఖర్ 8.వి.శ్రీనివాసరావు
9.పి.వి.శోభన్ 10.కె.వెంకయ్య
11.దండే శ్రీనివాసరావు 12.దినకర మణికంఠ
13.యస్.కళ్యాణ్ కుమార్ 14.కె.గంగాధర్ కుమార్
...రెస్పాండెంట్లు

సదరు పై నెంబర్ పిటిషనులో పిటిషనరు ఇందలి రెస్పాండెంట్లు ఐన 1 టు 14 వారుల పై ఐ.పి. దాఖలు చేయగా, వీరు కాకుండా ఇంకను ఎవరైనా ఉన్న యెడల పై కోర్టు యెదుట ది.18-12-2023వ తేదీన ఉదయం 10-30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని, అడ్వకేట్ ద్వారా కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేదీ:18-12-2023

పి.హరనాథబాబు,
బి.సలీమ్,
పిటీషనరు తరపు న్యాయవాదులు,
నరసరావుపేట.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE TENALI
I.A 988/2023 in O.S 442/2023

Between:
Vallabhaneni Bhargav ...Petitioner/Plaintiff
Vs
Vishnumolakala Subba Rao ...Respondent/Defendant
To
Vishnumolakala Subba Rao S/o Srinivasa Rao, Business, R/o Near Vetarnary Hospital, Gandhi Nagar, Tenali.

పై నంబరు జప్తు పిటీషనులో మీకు ఎన్ని పర్యాయమలు శ్రీకోర్టువారి ద్వారాన్నూ Postal ద్వారాన్నూ నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేసియున్న కారణమున శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.18-12-2023వ తేదికి వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10-30 గం॥కు మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున దావా పిటీషను తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది

వాయిదా:18-12-2023

తెనాలి

ఇట్లు
Avula Bhanu Prakash,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
సెల్ నం.9441525944

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE TENALI
O.S 442/2023

Between:
Vallabhaneni Bhargav ...Plaintiff
Vs
Vishnumolakala Subba Rao ...Defendant
To
Vishnumolakala Subba Rao S/o Srinivasa Rao, Business, R/o Near Vetarnary Hospital, Gandhi Nagar, Tenali.

వాది తరపు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు వాది మీపై దావా దాఖలు చేయగా సదరు దావాలో మీకు అనేక పర్యాయమలు కోర్టు ద్వారాన్నూ Postal ద్వారాన్నూ నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్న కారణమున శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై ది.18-12-2023వ తేదికి వాయిదా వున్నది. సదరు తేది ఉదయం 10-30 గం॥కు మీరు గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయటమైనది

వాయిదా:18-12-2023

తెనాలి

ఇట్లు
Avula Bhanu Prakash,
వాది తరపు అడ్వకేట్,
సెల్ నం.9441525944

పోలీసులు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

కన్నా ఇంటి ముందు యువకులు హల్‌చల్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఇంటిముందు కొంతమంది యువకులు హల్ చల్ చేశారు. పట్టణంలోని రఘురాంనగర్‌లోని కన్నా లక్ష్మీనారాయణ ఇంటి ముందు మంగళవారం తెల్లవారుజామున కొంతమంది యువకులు మద్యం సేవించి కారులో వచ్చి వైసిపి పాటలు పెట్టి హంగామా చేశాఉ. దీనిపై టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కన్నా ఇంటి ముందు మద్యం సేవించిన యువకులపై చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐ ప్రభాకర్‌కు టిడిపి పట్టణ కార్యదర్శి జానీబాబు, కొండా తదితర నాయకులు ఫిర్యాదు ఇచ్చారు.

వినియోగదారుల రక్షణ చట్టం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యజ్ఞనారాయణ తదితరులు

గ్యాస్ సిలిండర్‌ను కాటా వేసి ఇవ్వాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట : పట్టణంలోని శారద జెడ్‌పి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పి.యజ్ఞ నారాయణ మంగళవారం పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఏదైనా వస్తువును కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలన్నారు. నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించాకే కొనాలని చెప్పారు. వస్తువు కొనుగోలు చేసిన తర్వాత వినియోగదారుడు నష్టపోతే కోర్టును ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చని వివరించారు. ఐఎస్ఐ, అగ్మార్క్ బిఐఎస్, హాల్ మార్క్ ఇటువంటి వాటి గురించి తెలుసుకొని ఆయా వస్తువులు కొనుగోలు చేయలన్నారు. గ్యాస్ సిలిండర్ ప్రమాదాల వల్ల నష్టపోయిన కుటుంబాల వారు సంబంధిత ఏజెన్సి ద్వారా నష్టపరిహారం పొందవచ్చున్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరీకి 15 కిలోమీటర్ల పరిధిలోపు ఛార్జీ ఏమీ ఇవ్వనక్కర్లేదని, గ్యాస్ డెలివరీ సందర్భంలో సిలిండర్‌ను కాటా వేసి వినియోగదారుడు చూపించాల్సిన బాధ్యత ఏజెన్సీలదేనని అన్నారు. ఈ సందర్భగా వినియోగదారుల హక్కులపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రత్నజ్యోతి, షేక్ షాముల్లా, పి.రమేష్, ఎం.ప్రసాద్, రవి నాయక్, విక్రం పాల్గొన్నారు.

నాగిరెడ్డిపాలెంలో ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - బెల్లంకొండ : మండలంలోని నాగిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి వెంబడి కాల్వల్లో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వ్యర్థాలు అడ్డుపడి మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతోపాటు రహదారిపై రావటంతో సర్పంచ్ గంగిరెడ్డి హనుమాయమ్మ ప్రతాపరెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా పనులు చేయిస్తున్నామన్నారు. ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో పమ్మి శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల రామకృష్ణ (బాబు) పాల్గొన్నారు.

ఇల్లే కాదు.. బతుకుదెరువూ కూలుతుంది..

- రోడ్డు విస్తరణకు మార్కింగ్‌పై దొడ్లేరు గ్రామస్తుల ఆవేదన
- జెసిని కలిసి వినతి - ప్రత్యామ్నాయంపై వివరణ
- ప్రజాభిప్రాయం మేరకే పనులు చేస్తామని జెసి హామీ

జెసిని కలిసేందుకు వచ్చిన దొడ్లేరు గ్రామస్తులు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అమరావతి నుండి బెల్లంకొండ అడ్డరోడ్డు వరకు రోడ్డు విస్తరణలో భాగంగా తమ ఇళ్ల గోడలపై హద్దులు వేస్తున్నారని, అయితే తమకు ముందస్తుగా సమాచారమేమీ ఇవ్వలేదని పల్నాడు జిల్లాలోని క్రోసూరు మండలం దొడ్లేరు ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. దీనిపై విన్నవించేందుకు సిపిఎం ఆధ్వర్యంలో బాధితులంతా పల్నాడు జాయింట్ కలెక్టర్‌ను కలిశారు. తమ ఇళ్లు, గోడలు కూల్చేస్తారనే భయంగా ఉందని వాపోతున్నారు.

దీనిపై సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ ఇళ్లను కూల్చకుండానే రోడ్డు విస్తరణకు అవకాశం ఉన్నా ఆ ప్రత్యామ్నాయాలను అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఇళ్ల ముందు ప్రతిఒక్కరూ నాలుగైదు అడుగుల స్థలాన్ని వదిలేసి నిర్మించుకున్నారని, అయితే రోడ్డుకు ఇరువైపులా 9-9 మీటర్ల చొప్పున వెడల్పు చేస్తున్నారని తెలిపారు. ఇదే జరిగితే విస్తరణ ప్రభావానికి గురయ్యే ఇళ్లల్లో ఉండడానికి వీలుకాదని, కొన్నిళ్లయితే పూర్తిగా పోయే అవకాశం ఉందని చెప్పారు. ఈ సమస్య లేకుండా హస్నాబాద్ నుండి గరికపాడు రోడ్డు మార్గంలో కాల్వ ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి మీదుగా బైపాస్ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. దీనిపై బాధితులు పలుమార్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దృష్టికి తీసుకెళ్లినా సరిగా స్పందించలేదని, అధికారులతో మాట్లాడి రోడ్డుకిరువైపులా 3-3 మీటర్ల వరకు తగ్గించేలా చూస్తానని మాత్రమే చెప్పారని అన్నారు. ఇంటి యజమానుల స్థలాన్ని వారి అనుమతి లేకుండా బలవంతంగా తీసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని, తప్పని పరిస్థితుల్లో తీసుకోవాల్సి వస్తే బాధితులకు సరైన నష్టపరిహారంతో పాటు నివాస స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికోసం బాధితుల పక్షాన సిపిఎం పోరాడుతుందని స్పష్టం చేశారు. దీనిపై జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్ స్పందిస్తూ గృహ యజమానుల అనుమతుల్లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ విస్తరణ పనులు చేపట్టబోమన్నారు. బాధితులతో రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడాలని, పున:సమీక్షించి ప్రజాభిప్రాయం మేరకు చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించినట్లు రవిబాబు తెలిపారు.

ఇల్లు కట్టి రెండేళ్లయిన కాలేదు

అనారోగ్యంతో భర్త చనిపోయాడు. ఉన్న కొద్దిపాటి స్థలంలో కొంత అప్పు చేసి ఇల్లు కట్టుకున్నాం. నిర్మాణం పూర్తి చేసి రెండేళ్లు కూడా కాలేదు. పింఛను సొమ్ముతో కాలం వెళ్లదీస్తుంటే రోడ్డు విస్తరణంటూ ఇంటి గోడలపై హద్దు గుర్తులేశారు. ఎవరెప్పుడు వచ్చి కూలుస్తారోనని భయంగా ఉంది.

ఆవుల వెంకట్రావమ్మ

ఇల్లు మొత్తం పోతుంది : శ్రీను

ఒక్క సెంటులో ఇల్లేసుకున్నాం. రోడ్డును విస్తరిస్తే మా ఇల్లంతా పోతుంది. ఇక మేమెక్కడ బతకాలి? ఇక్కడున్న 100 ఇళ్లకు రోడ్డు వెంట ఉన్న బావి ద్వారానే నీరు సరఫరా అవుతోంది. రోడ్డు విస్తరణలో ఆ బావిని కూడా పూడ్చేయాల్సి ఉంటుంది. మా జీవనాన్ని అస్తవ్యస్తం చేయకుండా అధికారులు ప్రత్యామ్నాం ఆలోచించాలి.

బతుకుదెరువూ పోతుంది

తరతరాలుగా చిన్న హోటల్‌ను నడుపుతూ బతుకుతున్నాం. మాతోపాటు మరికొందరికి పని ఇస్తున్నాం. హోటల్ నిర్మాణ సమయంలో అప్పటి అధికారుల సూచన మేరకు సొంత స్థలం కొంత వదిలి నిర్మాణం చేపట్టాను. రోడ్డు విస్తరణ జరిగితే హోటల్‌లో 80 శాతం పోతుంది. మా బతుకుదెరవూ పోతుంది.....**గాలి కొండలు**

రోడ్డు పక్కనున్న కొద్దిపాటి స్థలంలో ఇంటి నిర్మాణంతో పాటు చిన్న బట్టల దుకాణం నడుపుతూ బతుకుతున్నాం. రోడ్డు విస్తరణ చేపడితే ఒక గది పూర్తిగా పోతుంది. వంట గది, మరుగు దొడ్డి తప్ప ఏమీ మిగలదు.....**త్రివేణి**

శిలా ఫలకం వద్ద పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తదితరులు

ఆధునీకరించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణ శివారు ప్రాంతంలోని 132/33 ఉప విద్యుత్ కేంద్రాన్ని ఆధునీకరించగా దీన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం ప్రారంభించారు. పట్టణంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ హాజరై మాట్లాడుతూ పిడుగురాళ్ల చుట్టుపక్కల మండలాలైన రాజుపాలెం, మాచవరం, బెల్లంకొండ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. సుమారు రూ.56 కోట్లతో 132/33 కెవి ఉప కేంద్రాన్ని 220/132/33 కెవి ఉపకేంద్రంగా ఆధునీకరించినట్లు చెప్పారు. గృహ, పరిశ్రమల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఉప కేంద్రాన్ని ఆధునీకరించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందచేయడానికి ఈ ఉపకేంద్రం ఉపయోగ పడుతుందన్నారు. వర్షాభావ పరిస్థుతుల దష్ట్యా రైతులు ఈ సంవత్సరం బోర్లపై ఆధారపడి సాగు చేస్తున్నారని, వారికి విద్యుత్ ఉపకేంద్రం అన్ని విధాల ఉపయుక్తమని చెప్పారు. రైతులకు గతంలో 7 గంటల విద్యుత్ అందించేవారని నేడు 9 గంటలు నిరంతర విద్యుత్‌ను వైసిపి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. కార్యక్రములో ఆర్‌డిఒ రమాకాంత్‌రెడ్డి, ఎపి ట్రాన్స్‌కో ఎస్‌ఇ శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి ఏం చేశారు?

బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నూజండ్ల మండలం ఉప్పలపాడులో మంగళవారం నిర్వహించగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు హాజరయ్యారు. గ్రామంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్‌సెంటర్, అమూల్ పాలకేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలపై కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు ఒక్కటంటే ఒక్కటి చెప్పుకోదగ్గ అభివృద్ధి పని చేశారా? అని ప్రశ్నించారు. కంభంపాడు, కొత్త ఉప్పలపాడు, ములకలూరు, కొత్తకొత్తపాలెం, కొండలరాయునిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్మాణానికి తాను అన్నీ కార్యాలయాలు తిరిగి రూ.90 కోట్లు నిధులు మంజూరు చేయించానన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
బుధవారం 29 నవంబర్ 2023

సమావేశంలో మాట్లాడుతున్న రాధ

8 నుండి అంగన్‌వాడీల నిరధిక సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో డిసెంబర్ 8 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం గుంటూరు ఈస్ట్ పరిధిలోని పలు సెక్టార్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు గుంటూరు నగర తూర్పు కమిటీ ప్రదాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత అనేక నెలలుగా అంగన్‌వాడీలు వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి, అధికారులకు వివిధ రూపాల్లో విన్నవించినా పట్టించుకోలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అదనపు వేతనాలు ఇస్తామని వాగ్ధానం చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా హామీని అమలు చేయలేదన్నారు. అంగన్‌వాడీ యూనియన్ నగర నాయకురాలు టి.రాధ మాట్లాడుతూ కొత్త యాప్‌ల పేరుతో పనిభారం పెంచుతున్నారని, పనికి తగ్గ వేతనం ఇవ్వట్లేదన్నారు.మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులని చూపిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయట్లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జరుగుతున్న నిరవధిక సమ్మెలో అంగన్‌వాడీలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రైవేటు లే అవుట్లకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-గుంటూరు

లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రైవేట్ వెంచర్లు, లేఅవుట్లు తగిన అనుమతులతోనే ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే పట్టణ ప్రణాళిక అధికారులు తొలగింపు చర్యలు తీసుకుంటారని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ ఏటుకూరులో అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న లేఅవుట్‌ని తనిఖీ చేసి తదుపరి అనుమతులపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వెంచర్లు అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే సంబందిత ప్లానింగ్ కార్యదర్శి, పట్టణ ప్రణాళిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంచర్ల రోడ్ వైడెనింగ్ పోర్షన్, అంతర్గత రోడ్ల వెడల్పు, ప్లాట్ల కొలతలు, మార్ట్‌గేజ్ ప్లాట్లు, యుటిలిటి ఏరియా, ఎమినిటీస్ ఏరియా, ఓపెన్ స్పేస్, గ్రీనరి, డ్రైన్ల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకొని నేరుగా తనిఖీ చేశారు. అనంతరం పట్టణ ప్రణాళిక అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనల మేరకే వెంచర్లకు అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. పర్యటనలో సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, డిప్యూటీ సిటీప్లానర్ కోటయ్య, టిపిఎస్ సువర్ణకుమార్, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలో ఎసిఈఆర్‌బిఒ బృందం

బేయర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఉత్పాదన ఎసిఇఆర్‌బిఒ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

బేయర్ క్రాప్ సైన్స్ కంపెనీ వారి నూతన ఉత్పాదన ఎసిఇఆర్‌బివో ఆవిష్కరణ కార్యక్రమం ఏటుకూరు రోడ్డులోని ప్రత్యేక వేదికపై కంపెనీ ప్రతినిధులు మంగళవారం నిర్వహించారు. మిరప, వరి పంటలలో తెగుళ్ళ నియంత్రణకు రూపుదిద్దుకున్న నూతన ఉత్పాదన ఆవిష్కరణలో కంపెనీ కమర్షియల్ మేనేజర్ సిహెచ్ కొండారెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కంపెనీ ఉత్పత్తులు ఉన్నాయన్నారు. వాటిలో వరి, మిరపలో చీడపీడల నివారణకు ఏసిఇఆర్‌బివో కీలకంగా పనిచేస్తుందన్నారు. దానిని పిచికారి చేసే విదానం, ఉపయోగించాల్సిన సమయం, మోతాదును రైతులకు వివరించారు. కార్యక్రమంలో సిఎం సురేష్‌రెడ్డి, ఎఫ్ఎస్ శ్రీనివాస్, అరుణ్, కంపెనీ ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు, ఉమ్మడి గుంటూరు జిల్లా డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

స్వీప్ కార్యక్రమంపై జెసి సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రతి కళాశాలలో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ ఏర్పాటు చేయటం, 18 ఏళ్ల నిండిన విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను కోరారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంపై నోడల్ ఆఫీసర్లు, ఇఆర్‌ఒలు, స్పెషల్ ఏఈఆర్‌ఒలు, ప్రిన్సిపాల్స్‌తో జేసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులకు ఓటు హక్కు నమోదు, వినియోగించటంపై అవగాహనకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు గుర్తించిన 399 కళాశాలలకు సంబంధించిన కాలేజీ అంబాసిడర్‌లను, విద్యార్ధి లీడర్లను నియమించి ఈ కార్యక్రమమును విజయంతము చేయాలని కోరారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.చంద్రేఖర్‌రావు, నోడల్ ఆఫీసర్ కె.జుబేర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

బిసిలకు వైసిపి వొరగబెట్టింది ఏమీలేదు

నిధులు, విధులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా 56 మంది చైర్మన్లు
రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకుల ధ్వజం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో బిసిలకు వైసిపి ప్రభుత్వం వొరగబెట్టింది ఏమీ లేదని పలువురు నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక ఎన్జీవోస్ కల్యాణ మండపంలో గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర బిసి విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లగా వైసిపి పాలనలో బిసిలు అణచివేతకు గురవుతున్నారని అన్నారు. బిసిలలో ఐక్యత లేకపోవడం వల్ల దాడులు పెరిగాయన్నారు. అనైక్యత కారణంగా అందరికీ చులకనైపోయామన్నారు. బిసిల ఐక్యత చాటిచెప్పడం కోసమే పార్లమెంటుల వారీగా అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్ర స్థాయి అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ జరుగుతుందన్నారు. బిసి సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్ల రూపాయలు దారి మళ్లించారని 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క బిసికి కూడా మేలు జరగలేదన్నారు. కార్పొరేషన్ చైర్మన్లకు విధులు,నిధులు లేవన్నారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నిధులు విధులు లేని కార్పొరేషన్లు మన మొహాన కొట్టి.. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు, ఆర్థిక ప్రయోజనాలు దక్కే కాంట్రాక్టులు జగన్ రెడ్డి సొంత వర్గానికి కట్టబెడుతున్నాడన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొరివి వినయ్ మాట్లాడుతూ 56 బీసీ కుల కార్పొరేషన్ల ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వారి అభివద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయకుండా నిదులు కేటంచకుండ నిర్వీర్యం చేసిందన్నారు. నవరత్నలే సర్వరోగనివారిణి లాగా ప్రచారం చేస్తూ బిసి సంక్షేమ పథకాలను,రాజ్యాంగ బద్దమైన హక్కులను కాలరాస్తు బీసీలకు ద్రోహం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ, జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర, బూర్ల రామాంజనేయులు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల

శేషయ్య రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, జోన్ 3 బిసి విభాగం పరిశీలకులు తమ్మిశెట్టి రమాదేవి, అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ పరిశీలకులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి తన్నీరు ఆంజనేయులు, దేవాంగ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సజ్జ హేమలత, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూసపాటి శేషగిరిరావు, జిల్లా మత్స్యశాఖ బోర్డు డైరెక్టర్ పాశం ఉమామహేశ్వరి, బీసీ సంక్షేమ నాయకులు ఉగ్గం సాంబశివరావు శాలివాహన సంఘం నాయకులు శివన్నారాయణ, సమాజ్ వాదీ నాయకులు కాశిం వెంకటేష్, రజక సంఘం నాయకులు మెట్టపల్లి మహేందర్, నూర్ భాష సంఘం నాయకులు షేక్ బాజీ, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు తాడికొండ నరసింహారావు, కృష్ణ బలిజ సంఘం నాయకులు పాశం వెంకటేశ్ తదితరులు మాట్లాడారు.

జాతీయ సదస్సుకు పీజీ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి డేర్మాటలాజీ పీజీ వైద్య విద్యార్థులు ఏలూరులో జరిగిన రాష్ట్ర సదస్సులో క్విజ్ పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 25,26 తేదీల్లో ఏలూరు లో డేర్మాటలాజీ రాష్ట్ర సదస్సు లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి డేర్మాటలాజీ పీజీ వైద్య విద్యార్థులు జ్యోతిర్మయి, అక్షయ రాష్ట్ర క్విజ్ పోటీల్లో పాల్గొని మొదటి బహుమతులు సాధించారని చెప్పారు. వీరు జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు కూడా ఎంపికయ్యారని ఆయన అన్నారు. కార్యక్రమం లో డాక్టర్ మోహన్ రావు, డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తానంటున్న తాడేపల్లి యువకుడు

ప్రజాశక్తి-తాడేపల్లి :ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తే క్రీడల్లో రాణిస్తానంటున్నాడు తాడేపల్లి యువకుడు. పట్టణంలోని డోలాస్‌నగర్ ప్రైమ్ గెలాక్సీ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న సుదర్శన్ కుంచనపల్లిలోని గీతాంజలి హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో జూనియర్స్ విభాగంలో అథ్లెటిక్‌గా గుర్తింపు పొందినట్లు తెలిపాడు. ఫుట్‌బాల్ అంటే తనకు చాలా ఇష్టమైన ఆట అని సుదర్శన్ చెబుతున్నాడు. ప్రభుత్వం పెద్దఎత్తున నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రాలో భాగంగా తన ప్రతిభను గుర్తించి తనను ప్రోత్సహించాలని కోరుతున్నాడు. తాను చదివే పాఠశాలలో ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పాటు ప్రత్యేకంగా కోచింగ్ తీసుకోవడం వల్ల తాను ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపాడు. ఇటీవల కేరళలో జరిగిన జాతీయ స్థాయి సెలక్షన్స్‌లో అన్ని రాష్ట్రాల వారిలో పోటీ పడినట్లు చెప్పాడు. తనకు నాల్గో స్థానం దక్కిందని వివరించాడు. 29వ తేదీ నేపాల్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పాడు. తన తల్లిని గతంలో వచ్చిన కోవిడ్ కబలించిందని కన్నీరు పెట్టుకున్నాడు. తండ్రి ప్రోత్భలంతో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నదే తన ధృడ నిశ్చయమని, అందుకు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా కావాలని సుదర్శన్ కోరుతున్నాడు.

మాట్లాడుతున్న సుదర్శన్

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

తాడేపల్లి గూడెంలో 3,4 తేదీల్లో రజక వృత్తిదారుల గర్జన సభ

ప్రజాశక్తి-తాడేపల్లి

రజక వృత్తిదారులకు ప్రభుత్వం సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు కోరారు. డిసెంబర్ 3, 4 తేదీల్లో రజక వృత్తిదారుల గర్జన సభ తాడేపల్లిగూడెంలో జరుగుతుందని చెప్పారు. సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం తాడేపల్లి పట్టణంలోని రజక వృత్తిదారుల పేటల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల జరిగిన గ్రూపు మీటింగ్‌ల్లో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లాండ్రీ వృత్తిదారులకు నెలకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో వివిధ దోబిఖానా కాంట్రాక్టు పనులు, దోబి పోస్టులు వృత్తిదారులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి.సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు ఎం.సుబ్బారావు, కె.వీరాంజనేయులు, టి.శివయ్య, సుబ్బలక్ష్మి, రాధిక, ధనలక్ష్మి, రమణ, నాగమణి, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరల సాగు విధానాన్ని పరిశీలిస్తున్న జెసి

జెసి ఇంటి ఆవరణలో ప్రకృతి విధానంలో సాగు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి ఒక్కరూ తమ ఇంటి ప్రాంగణంలో ఉన్న ఖాళీ స్థలంలో ప్రకృతి వ్యసాయం విధానంలో న్యూట్రీ గార్డెన్స్ వేసుకోవడం శ్రేయస్కరమని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అన్నారు. జెసి ఉంటున్న ఇంటి ఆవరణలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న పెరటి తోటలను జెసితో కలిసి జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖాధికారి కె.అమలకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, పూలు అన్ని మొక్కలను ఘనజీవామృతం, జీవామృతం, దశపరిని కషాయం మొదలైన వాటిని ఉపయోగించి పెంచుతున్నట్లు చెప్పారు. దీనిద్వారా తక్కువ ఖర్చుతో కుటుంబానికి సరిపడా ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను పొందవచ్చన్నారు. ఈ విధానాన్ని ప్రతి కుటుంబం పాటిస్తే మార్కెట్ వెళ్లాల్సిన అవసరం లేకుండా, పురుగుమందుల అవశేషాలు లేని ఆరోగ్యకరమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తమ ఇంటి ఆవరణలో పండించుకోవచ్చని చెప్పారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే చెప్పండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సత్తెనపల్లి ఆర్డీఓ బిఎల్ఎన్ రాజకుమారి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తన కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. 0 డోర్ నెంబర్లు, డబుల్ ఎంట్రీ ఓటర్లుపై చర్చించారు. 18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో తప్పొప్పులుంటే తెలపాలన్నారు. సమావేశంలో తహశీల్దార్లు సురేష్, భవనీ శంకర్ టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు, పట్టణ కార్యదర్శి జానీబాబు, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'సిఎం ఈసారైనా మాట నిలబెట్టుకోవాలి'

ప్రజాశక్తి - చిలకలూరిపేట

విజయవాడలోని స్వరాజ్ మైదానంలో స్మృతి వనం, రూ.400 కోట్లతో 125 అడుగుల ఎత్తున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడంతోపాటు పలుమార్లు సమీక్షలు చేసినా విగ్రహ ప్రారంభం మాత్రం వాయిదాల మీద వాయిదాలు పడుతోందని ఏపీ గిరిజన సంఘ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ విమర్శించారు. ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొదట అంబేద్కర్ జయంతి, తర్వాత నవంబర్ 26 రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా విగ్రహాని ప్రతిష్టిస్తామని చెప్పారని, ఇప్పుడు 2024 జనవరి 24న అంటున్నారని అన్నారు. ఈసారైనా చెప్పిన సమయానికి పూర్తి చేయాలని కోరారు.

సత్తెనపల్లిలో నివాళులర్పిస్తున్న మంత్రి రాంబాబు తదితరులు

పిడుగురాళ్లలో నివాళులర్పిస్తున్న సిపిఐ, సిపిఎం, పిడిఎం నాయకులు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. జోత్యిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. ఇందులో భాగంగా సత్తెనపల్లిలోని వైసిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి మంత్రి రాంబాబు పూలమాలలేసి మాట్లాడారు. పూలే స్ఫూర్తితో వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని చేరువ చేసిదని అన్నారు. గతంలో ఏ ప్రశభుత్వం చేయని విధంగా సామాజిక న్యాయాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. అనంతరం ఆర్యవైశ్య నాయకులు, కలాం చేయూత నిర్వాహకులు వెలుగూరి శరత్‌బాబు అందించిన నాలుగు చక్రాల బండిని కోటేశ్వరి అనే మహిళకు మంత్రి అందించారు. నాయకులు సిహెచ్ సాంబశివరావు, నాగుల్ మీరాన్, పి.సూరిబాబు, ఎ.శివప్రసాద్, కోటేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, నరసరావుపేట

సామాజిక విప్లవ ఉద్యమ పితామహుడు పూలే అని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. కలెక్టర్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. అణగారిన, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, రెవెన్యూ అధికారి కె.వినాయకం పాల్గొన్నారు. వైసిపి కార్యాలయం నుండి పల్నాడు రోడ్డులోని



నరసరావుపేటలో నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

పూలే విగ్రహం వరకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు ప్రదర్శనగా వెళ్లాయి. అనంతరం విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని, పూలే ఆలోచనలతో ప్రభావితమైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశ కుల వ్యవస్థ మీద అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. సామాజిక అసమానతలు లేని నూతన సమాజాన్ని వారు కాంక్షించారని చెప్పారు. ఈ దిశలోనే వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని, నూటికి 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిమ్ మైనారిటీల అభ్యున్నతికి పాటుపడుతోందన్నారు. వైసిపి నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి తన అనుచరులతో ప్రదర్శనగా వచ్చి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయంలో చిత్రపటానికి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. మహిళా అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు, దాసరి నరసింహారావు పాల్గొన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సయ్యద్ జిలాని నివాళులర్పించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని కన్నెగంటి హనుమంతు భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం నాయకులు జె.కృష్ణనాయక్, టి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ మహిళలు విముక్తి కావాలంటే చదువు అనేది ప్రధానమైందని, అణగారిన వర్గాలకు అది తప్పనిసరి అవసరమని పూలే చెప్పారని అన్నారు. దీనికి అనుగుణంగా తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పారని, ఇద్దరూ కలిసి ఆ కృషిని కొనసాగించారని అన్నారు. కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, భారత బచావో పల్నాడు జిల్లా కార్యదర్శి, సర్దార్ భారత బచావో సీనియర్ నాయకులు నల్లబోతు రాజు, ఎంఆర్‌పిఎస్ నాయకులు నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటకృష్ణ, షేక్ హుస్సేన, వై.శ్రీనివాసరావు, పి.సుజాత, బి.కవిత, డి.భూలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -అమరావతి

స్థానిక తల్లం బ్రహ్మయ్య స్మారక భవనంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నాయకులు విశ్రాంత విద్యుత్ శాఖ ఉద్యోగి సూరిబాబు పూలమాలలేసి నివాళులర్పించారు. కుల నిర్మూలన, స్త్రీ విద్య వ్యాప్తి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే తన జీవితాంతం కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలు వ్యతిరేకంగా పోరాటం చేయటమే కాకుండా వితంతు వివాహాల్ని ప్రోత్సహించారని చెప్పారు. అయితే నేటి ఆధునిక సమాజంలోనూ వివక్ష, అసమానతలు కొనసాగుతున్నాయని, వీటిపై పూలే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. నాయరకులు బి.సూరిబాబు, ప్రసాదు, రాజ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక కొత్తపేటలోని తన కార్యాలయంలో పూలే చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాలలేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు జి.కాలేష, మార్కెట్ నన్నేసా, పి.రమేష్, కోటయ్య, వాసు, మస్తాన్ నాయక్, ఆర్.వెంకటరత్నం, జి.గురునాథం, జె.తిరుపతిరావు, జె.నాగేశ్వరరావు, నరసింహరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక గడియార స్తంభం సెంటర్లో శ్రీశ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో గడియారం స్తంభం వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు మాట్లాడారు. కె.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసరావు, ఎం.నాగరాజు, టి.కాసులు, జి.పద్మ పాల్గొన్నారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

అమరావతిలో నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు

వినుకొండలో మక్కెన మల్లికార్జునరావు తదితరుల నివాళి

చిలకలూరిపేటలో పండ్లు పంపిణీ

చట్ట ప్రకారమే ఓట్ల నమోదు, తొలగింపు

ప్రజాశక్తి - పెదకూరపాడు

చట్టప్రకారం ఓట్ల నమోదు, తొలగింపులు ఉంటాయని పెదకూరపాడు నియోజకవర్గ ఓట్ల నమోదు అధికారి నాగజ్యోతి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పెదకూరపాడు మండల ఏఈఆర్ఓ జియా ఉల్హక్, అమరావతి మండల ఏఈఆర్ఓ విజయ శ్రీ, బెల్లంకొండ మండలం ఏఈఆర్ఓ క్షమారాణి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రసకందాయంలో ఆంధ్రాప్యారిస్ రాజకీయం

- టిడిపి, జనసేన ఉమ్మడి అజెండాతో బరిలోకి
- సంక్షేమ పథకాలే గెలిపిస్తాయంటున్న వైసిపి

ప్రజాశక్తి-తెనాలి

ఆంధ్రాప్యారిస్ రాజకీయం వేడెక్కుతోంది. సాధారణ ఎన్నికల గడువుకు ఐదు నెలల ముందుగానే ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. నిన్న మొన్నటి వరకూ మూడు ప్రధాన పార్టీలు ఎన్నికల బరిలో ఉంటాయని అంతా భావించారు. అయితే తాజాగా నెలకొన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపి, జనసేన మధ్య పొత్తు కుదరటంలో వారికి వైసిపి ప్రత్యర్థిగా నిలవనుంది. ఇప్పటివరకూ తెనాలిలో పోటీ చేసేది నేనంటే నేనని చెప్పుకున్న టిడిపి, జనసేన నాయకులు ఇప్పుడు అభ్యర్థిని పార్టీలే నిర్ణయిస్తాయని చెబుతున్నారు. అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కలిసి ప్రజల్లోకి వెళుతున్నారు. దీంతో తెనాలి రాజకీయం రసకందాయంలో పడింది. నియోజకవర్గంలో ఓటర్లు, 2014, 2019 ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, వారు సాధించిన ఓట్లు, తాజా పరిస్థితులను పరిశీలిస్తే.....

తెనాలి నియోజకవర్గంలో తెనాలి, కొల్లిపర రెండు మండలాలున్నాయి. తెనాలి మండలంలో 18 గ్రామాలుండగా, కొల్లిపర మండలంలో 20 గ్రామాలున్నాయి. తెనాలి మున్సిపాలిటీ, రూరల్ మండలం, కొల్లిపర మండలం మొత్తం కలిపితే దాదాపుగా 2.63లక్షల మంది ఓటర్లున్నారు. తాజా గణాంకాలతో ఈ సంఖ్య కొంత పెరిగే అవకాశం ఉంది. ఇక ఎన్నికల్లో పోటీ చేసే నాయకుల విషయానికి వస్తే ప్రధాన పార్టీల నాయకులంతా వరుసగా 2014, 2019లో పోటీ చేసిన వారే. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున అన్నాబత్తుని శివకుమార్, టిడిపి తరపున ఆలపాటి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ నుంచి నాదెండ్ల మనోహర్ పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ 93,524 ఓట్లు రాగా, అన్నాబత్తుని శివకుమార్‌కు 74,459 ఓట్లు, నాదెండ్ల మనోహర్‌కు కేవలం 15,511 ఓట్లు వచ్చాయి. దీంతో ఆ ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించింది. తిరిగి

ఉమ్మడి ప్రచారంలో టిడిపి, జనసేన నాయకులు ఆలపాటి, నాదెండ్ల (ఫైల్ ఫొటో)

2019లో అదే అభ్యర్థులు ఎన్నికల్లో పోటీచేశారు. ఈదఫా నాదెండ్ల మనోహర్ జనసేన నుంచి పోటీచేసి 29,905ఓట్లను సాధించగా, వైసిపి నుంచి అన్నాబత్తుని శివకుమార్ 94,495 ఓట్లు, టడిపి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్ 76,846 ఓట్లు సాధించారు. 2014లో ఓటమి పాలైన శివకుమార్ 2019లో 17,469 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

తాజా రాజకీయ పరిణామాలు

తాజాగా రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన మధ్య పొత్తు ఖరారైంది. పొత్తు ఖరారైన తరువాత కూడా టిడిపి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ ఇరువురూ తెనాలి నుంచి పోటీ చేస్తారన్న వైనం ఆ పార్టీల క్యాడర్‌ను కొంత ఇరుకున పెట్టింది. ఈనేపథ్యంలో మనోహర్ జనసేన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, మరో అడుగు ముందుకు వేశారు. ఈ పరిణామాలు టిడిపి, జనసేన వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇది వైసిపికి మేలు చేసే పరిణామంగా కూడా

సామాజిక సాధికార బస్సుయాత్రలో ఎమ్మెల్యే, మంత్రులు (ఫైల్ ఫొటో)

కనిపించిన తరుణంలో ఒక్కసారిగా టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం ఏర్పాటైంది. సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్, నాదెండ్ల మనోహర్ ఇరువురూ ఒకే వేదికపై ప్రత్యక్షమయ్యారు. అభ్యర్థి ఎవరన్నది పార్టీ అధిష్టానాలే నిర్ణయిస్తాయని, ఈలోగా టిడిపి, జనసేన ఉమ్మడి కార్యాచరణకు అనుగుణంగా పనిచేస్తామని ఇరువురు నేతలు బహిరంగంగా ప్రకటించింది.

ఇక వైసిపి విషయానికి వస్తే 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను దాదాపు నూరు శాతం పూర్తి చేశామని ఆ పార్టీ ఢంకా బజాయిస్తోంది. అదే విషయాన్ని గట్టిగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలన్న ఆ పార్టీ అధినేత సంకల్పంతో సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు తీరు ఓ పక్కన పెడితే ఉద్యోగుల్లో తీవ్రమైన వ్యతిరేకతను మూటగట్టుకుంది. పన్నులమోత, విద్యుత్ చార్జీల పెంపు, నిత్యావసరాల ధరలు పెరుగుదల వంటి అంశాలు ప్రజల్లో భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి. ఇక అభ్యర్థుల బలాల విషయానికి వస్తే నియోజకవర్గంలో తెలుగుదేశం గెలిచినా, వైసిపి గెలిచినా వారి మధ్య ఓట్ల తేడా 17 నుంచి 19 వేల లోపే ఉంది. ఇప్పుడు తాజాగా జనసేన టిడిపితో జతకట్టడంతో లెక్కలు మారే పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

అంబటి రాయుడును సత్కరిస్తున్న కళాశాల బృందం

దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - తెనాలి

దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకంగా ఉండాలని భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ ఫార్మసీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత అన్ని విషయాల్లో ముందుండా లన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి మంచి లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఎదగాలన్నారు. అదే సమయంలో సామాజిక దృక్పథం అవసరమని చెప్పారు. విద్యార్థులతో క్రికెట్ ఆడి కొద్దిసేపు సందడి చేశారు. సందర్భంగా కళాశాల యాజమాన్యం అంబటి రాయుడిని ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటరమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

'మన ఇల్లు' ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ ఆధ్వర్యంలో స్థానిక నాజరు పేటలోని మన ఇల్లు వృద్ధా శ్రమంలో మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపకులు కె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ క్లబ్ తరపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా క్లబ్ సభ్యులు ఎన్ శ్రీకుమార్ కుమార్తె సిరి అభిజ్ఞ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేసినట్లు చెప్పారు. క్లబ్ అధ్యక్షులు ఎస్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం వృద్ధుల పట్ల ఆదరణ పెరగా లని అన్నారు. కార్యక్రమంలో ఎన్ కృష్ణ మోహనరావు, జె శ్రీనివాసరావు, ఎన్ శ్రీకుమార్, టి వరప్రసాద్, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఆశ్రమం నిర్వాహకులు చుండూరు భారత లక్ష్మి పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలతో ఇళ్లల్లోకి పాములు

తొలగించాలని ఇందిరా నగర్ వాసులు వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ఏ జి గేట్ వన్ వద్ద నుండి ఉత్తరం వైపు ఇందిరా నగర్‌కు వెళ్లే చర్చి రోడ్డు మార్గంలో ఏపీ ఎస్పీ వారి ఫెన్సింగ్ వున్నది. వారి పెన్సింగ్ లోపల పిచ్చి మొక్కలు విపరీతముగా పెరిగి అడవిని తలపిస్తున్నాయి. దాని వలన దోమలు మరియు పాముల సంచారం విపరీతంగా పెరిగి, పాముల ఇళ్ళలోకి వస్తున్నావు. ఫలితంగా ఈ వీధి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కావున పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించాలని ఎంటిఎంసి అధికారులను, ఏపీఎస్పీ అధికారులను ఇందిరానగర్ వాసులు కోరుతున్నారు.

17న పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి తెనాలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ తెనాలి శాఖ సమావేశం డిసెంబర్ 17న మధ్యాహ్నం 2.30 గంటలకు కొత్తపేటలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ రావు మంగళవారం తెలిపారు. సమావేశంలో పెన్షనర్స్ దినోత్సవం నిర్వహణ, 75 సంవత్సరాలు నిండిన వంద మంది పెన్షనర్లకు సత్కారం, కార్యాలయంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ప్రారంభోత్సవం, తదితర అంశాలపై చర్చ ఉంటుందన్నారు.

పొన్నూరు జిబిసి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ :పొన్నూరు పట్టణంలోని జిబిసి రోడ్డు విస్తరణ పనులు మంగళవారం ఆర్ అండ్ బి జెఇ ఎ. రాంబాబు పర్యవేక్షణలో కొలతలు ప్రారంభించారు. 650 మీటర్ల విస్తీర్ణంతో సిసి డ్రెయిన్లు రోడ్డు ఇరువైపులా కాల్వల నిర్మాణం చేపడుతున్నట్లు జేఈ తెలిపారు.

సామాజిక అంశాలపై యువతకు అవగాహన

మారుతి మహిళా సొసైటీతో వర్సిటీ సోషియాలజీ, సోషల్ వర్క్ విభాగం ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం మంగళగిరిలోని మారుతి మహిళా సొసైటీతో ఎంఒయు కుదుర్చుకున్నారు. దీని ద్వార రెండూ సంస్థలు కలసి సంయుక్తంగా సమాజ సంబంధ కార్యక్రమాలు, యువతకు ఆయా అంశాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించనున్నారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి మారుతి మహిళా సొసైటీ ప్రోగ్రాం అధిరాని ఎంఒయు గురించి వివరించారు. అలాగే ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆ వ్యాధిగ్రస్తుల పట్ల సామాజికంగా పాటించాల్సిన బాధ్యతల గురించి విభాగం విద్యార్థులకు తెలియజేశారు. సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజానికి ఎంతో ఉపయోగకరమైన ఇటువంటి ఎంఒయులు నిర్వహించడంలో తమ విభాగం ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. గతంలో కూడా ఇలాంటి అవగాహన సదస్సులు చాలా

విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేస్తున్న విసి తదితరులు

నిర్వహించినట్లు పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను సమాజానికి అనుసంధానం చేసి సమాజంలో ఉన్న రుగ్మతల తొలగింపుకు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సందర్భంలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ యం. త్రిమూర్తి రావు, ప్రొఫెసర్ కె. ధనలక్ష్మి, ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్, గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ రాజ్ కుమార్, పరిశోధకులు రాజేష్, స్వరూప్ పాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో టిడిపి వన సమారాధన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా గ్రామంలోని గంగా భ్రమరాంబ సమేత రుద్రేశ్వర స్వామి ఆలయం వద్ద టిడిపి నాయకులు వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో ఈ వన సమారాధన కార్యక్రమాన్ని కుల మత వర్గాలకు అతీతంగా జరిపినట్టు టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, మంగళగిరి నియోజకవర్గ పరిశీల కులు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు బి కృష్ణ వందన తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితా విడుదల

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ పరిధిలోని స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ఓటర్ల జాబితా విడుదల చేసినట్లుగా అసిస్టెంట్ ఎలక్ట్రోలాల్ రిజిస్ట్రేషన్ అధికారి కె హేమమాలిని మంగళవారం తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాను ఉంచినట్లుగా తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు ఉందో లేదో చూసుకోవాలని తెలిపారు. చేర్పులు, మార్పులు, తప్పులు సరి చేసుకోవడానికి డిసెంబర్ 2, 3 తేదీలలో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు, సూపర్వైజర్లు అందు బాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

'సంక్షేమం అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం'

ప్రజాశక్తి- తెనాలి

అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. పట్టణంలోని మూడవ వార్డులో మంగళవారం నిర్వహించిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కే దక్కు తుందన్నారు. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వ హయాంలో లబ్ధి పొందారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవుల కోటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం శేషాచలం, టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్‌కు ఏటా రెండు వేల డాలర్ల విరాళం

మత్తు వైద్యులు త్రిపురనేని రవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి అనస్థిషియా విభాగనికి ప్రతి ఏడాది రెండు వేల డాలర్లను అందచేయనున్నట్లు జింకాన మాజి అధ్యక్షుడు, ఎంసి హెచ్ కో ఆర్డినేటర్, గుండె జబ్బుల మత్తు వైద్యులు త్రిపురనేని రవి తెలిపారు. నాట్కోలో మంగళవారం రూ.అయిదు లక్షల విలువ గల ల్యారింగ్ స్కోప్, అక్టోపస్ పరికరాలను త్రిపురనేని రవి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ కు అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ త్రిపురనేని రవి మాట్లాడుతూ ఆసుపత్రిలో అనస్థిషియా విభాగానికి రూ.నాలుగు లక్షల విలువ గల ల్యాబ్ ట్యాప్, యల్ సి డి ప్రాజెక్ట్ లు, అవసరమైన పుస్తకాల కొను గోలు కోసం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఆపరేషన్ ముందు ఆపరేషన్ తర్వాత నొప్పి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశం పై ఆయన మాట్లాడారు. నేర్వ్ బ్లాక్ గురించి మాట్లాడుతూ నొప్పి, బాధ లేకుండా ఆపరేషన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉన్నా సమయంలో హెర్నియా ఆపరేషన్, థైరాయిడ్ గడ్డలు ఆపరేషన్ చేసినట్లు చెప్పారు. డాక్టర్ త్రిపురనేని చేసిన సూచనలు పి జి వైద్య విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా రీజినల్ అనాస్థిషియాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనాస్థిషియా హెచ్ ఓ డి డాక్టర్ పోలయ్య, జింకానా కో ఆర్డినేటర్ డాక్టరు హనుమంత రావు, డాక్టర్ బాలభాస్కర్, నాట్కో సమన్వయ కర్త వై అశోక్ కుమార్ పాల్గొన్నారు.

క్రీడల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

చదువుతోపాటు భాష్యం విద్యా ర్థులు క్రీడల్లో గొప్పగా రాణిస్తున్నారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. ఈనెల 26న అండర్ ఆర్మ్ క్రికెట్ టోర్నమెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా, గార్గేయపురంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గుంటూరు జిల్లా జట్టుకు భాష్యం రామ సేతు క్యాంపస్ విద్యార్థులు ప్రాతినిధ్యం వహించి, విజేతలుగా నిలిచారన్నారు. జిల్లా జట్టుకు భాష్యం విద్యార్థులు డి.వాసుదేవ్ కెప్టెన్‌గా వ్యవహరించగా, డి.గురుప్రసాద్, పి.మోహిత్‌చౌదరి, వై.ప్రేరణ్ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 29న రాజమండ్రిలో అండర్-14 ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీల్లో భాష్యం విద్యార్థి షేక్.మహమ్మద్ సాద్ బ్రాంజ్ మెడల్ సాధించాడని, భోపాల్‌లో జరగబోయే జాతీయ స్థాయి రైఫిల్ పోటీలకు ఎంపికయ్యాడని రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను రామకృష్ణ అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

ఘనంగా మేయర్ పుట్టినరోజు వేడుకులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక సంపత్ నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేడుకలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హేనీ క్రిస్టీనా, జిఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావటి మనోహర్‌నాయుడు సారథ్యంలో నగరపాలక సంస్థ మరింత అభివృద్ధి చెందాలని, తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాక్షించారు.కార్యక్రమంలో గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, డిప్యూటి మేయర్ షేక్.సజీల, నగర అదనపు కమీషనర్, డిప్యూటీ కమీషనర్లు, యస్.ఈ, ఈ.ఈ లు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, వైసిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేయర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రి నాగార్జున, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తదితరులు

ఉత్తమ ఎన్‌సిసి అధికారిగా కుమార్‌రాజా

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక టిజెపియస్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులుగా, యన్‌సిసి అధికారిగా విధులు నిర్వహిస్తున్న మేజర్ పి.కుమార్‌రాజా ఉత్తమ ఎన్‌సిసి అధికారిగా ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎబిపి మనోహర్ తెలిపారు. ఈమేరకు ఎన్‌సిసి వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని కల్నల్ యస్.యం.చంద్రశేఖర్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో కుమార్‌రాజాకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు, దేశాన్ని కాపాడే సైనికులు చాలా ముఖ్యమని, వారిని విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోహర్, ఎన్‌సిసి అదికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, జి.సురేష్‌కుమార్, స్వామి, శ్రీనివాసరావు, జయశైలజ, మణి, అన్నపూర్ణ తదితరులు కుమార్‌రాజాకు శుభాకాంక్షలు తెలిపారు.

కుమార్ రాజాను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ఆచూకీ లేని ఓటర్లకు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల నిబంధనల మేరకు ఓటర్ ఆచూకీ లేకుంటే ఫార్మాట్-బి నోటీసును రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపుతున్నామని, 15 రోజుల్లో సరైన సమాధానం ఇవ్వని ఓట్ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఫార్మేట్-బి, నూతన దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ కార్డులోని చిరునామాలో ప్రస్తుతం నివాసం లేని ఓటర్లును గుర్తించి, వారికి ఫార్మేట్-బి నోటీసుని రిజిస్టర్ పోస్ట్ చేశామని, 15 రోజుల్లో నిర్దేశిత ఓటర్ల నుండి తగిన వివరణ రాకుంటే ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ఓటు తొలగించడం జరుగుతుందని తెలిపారు. అలాగే అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించబడదని, అలా ఎక్కడైనా జరిగితే పీపుల్స్ రిప్రజెంటేటివ్ యాక్ట్-1950 ప్రకారం జిల్లా ఎన్నికల అధికారికి అప్పీల్ చేయవచ్చని, లేదా నూతన ఓటు కోసం ఫారం 6 ని దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీలు)/డిఎస్ఈ (డెమో గ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలు) ఉన్న ఓటర్లకు ఫార్మేట్-ఏ ద్వారా రిజిస్టర్ పోస్ట్ చేశామన్నారు. ఓటర్లు తమ ఓటు ఎక్కడ ఉంచాలో/ తొలగించాలో కన్ఫర్మేషన్ లెటర్ ద్వారా తెలియ చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సదరు అంశాలపై ప్రజలకు అవగాహన కల్గించడంలో సహకరించాలని కోరారు. ఓటర్‌కి సంబందించిన సమగ్ర సమాచారం బిఎల్‌ఓల దగ్గర ఉండాలని, తప్పనిసరిగా బిఎల్ఓ రిజిస్టర్ మెయింటెన్ చేయాలన్నారు. రాజకీయ పార్టీల నుండి, ప్రజల నుండి అందిన ఫారాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో పశ్చిమ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి, ఎఇఆర్‌ఒలు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్. శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, టిడిపి నుండి ఓంకార్, బిఎస్పీ నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, ఆప్ సేవకుమార్, సిపిఎం నుండి ఖాసిం, కాంగ్రెస్ నుండి గౌస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

10న బాలకుటీర్ లలిత కళా ఉత్సవం

పలువురుకి పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు

లలిత కళలను ప్రోత్సహించడానికి బాలకుటీర్ గత 28 సంవత్సరాలుగా సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన గరిగె ప్రభావతి స్మృతి దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 10న లలిత కళా ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాప కురాలు డాక్టర్ మంగాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవం సందర్భంగా అంద´చేస్తున్న పురస్కారాల వివరాలను ఆమె వెల్లడిం చారు. వివిధ లలిత కళల్లో ప్రతిభావంతులైన బాలలకు అందచేస్తున్న 'ప్రతిభాపల్లవం' పురస్కారానికి పోలవరపు సాధ్య ఎంపిక య్యారు. బాలసాహితీ సృజనకర్తలకు ఇస్తున్న 'మంగాదేవి బాలసాహిత్యం పురస్కారం'కు మంచి పుస్తకం సంస్థ తరపున కొసరాజు సురేష్, పోతురాజు భాగ్యలక్ష్మిని ఎంపిక చేశారు. సాహిత్య రంగానికి విశేష సేవలు అందిస్తున్న మహిళలకు అందచేస్తున్న 'మాలతీ ప్రమదా సాహితీ పురస్కారం'కు దేవనపల్లి వీణావాణి ఎంపికయ్యారు. మంచి పుస్తకం సంస్థ దశాబ్దాలుగా సమాజానికి ఉన్నత స్థాయి పుస్తకాలను అందిచేందుకు అవిరళ కృషి చేస్తూ బాలల్లో మానవీయ విలువలను మేల్కొలు పుతూ, వారిలో ఆశావహ ధృక్పదాన్ని, చైతన్య స్ఫూర్తిని నింపుతుందని మంగాదేవి పేర్కొ న్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా పనిచేస్తున్న వీణావాణి ప్రకృతి ప్రేమికురాలని, ఈమె 2018లో ' నిక్వణ', 2020లో 'శిలాఫలకం' కవితా సంకలనాలు వెలువరించా రన్నారు. సాధ్య నాలుగేళ్ల వయస్సులోనే సంగీత ప్రయాణం ప్రారంభించి, కర్ణాటక గాత్ర సంగీతంతో కొనసాగించి, పాశ్చాత్య సంగీతంలో ప్రవీణ అయ్యి, జాజ్ సంగీతంలో రాణించి, ప్రజా నురంజక కవిత్వం పంచుతూ అనేక అంతర్జాతీయ, జాతీయ పురస్కారాలు అందుకుందన్నారు. అదే విధంగా బాలల జగత్తులో కృషి చేసే తెలుగు గిజుభాయ్, బాలల ప్రేమికుడు సి.ఎ.ప్రసాద్‌ను ఈ ఏడాది ఆత్మీయ అతిథిగా గౌరవించుకోనున్నట్లు మంగాదేవి తెలిపారు.

సురేష్, భాగ్య

సిఎం ప్రసాద్

సాధ్య

వీణా వాణి

ఎస్ఆర్ఎం వర్సిటీ వీసీ మనోజ్ అరోరాకు భాస్కర్ అవార్డు

రిమోట్ సెన్సింగ్ రంగంలో అందించిన విశేష సేవలకు గుర్తింపు

అవార్డు కింద రూ. 2 లక్షల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం ప్రదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరాకు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అత్యున్నతమైనదిగా పేరున్న ప్రతిష్టాత్మక భాస్కర్ అవార్డు లభించింది. అంతరిక్ష పరిశోధనల్లో పేరున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ (ఐఎస్ఆర్ఎస్) ఈ అవార్డును ప్రకటించింది. సొసైటీ వార్షిక సమావేశం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం పూనేలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి సదస్సులో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ శైలేష్ నాయక్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ల చేతుల మీదుగా వీసీ మనోజ్ అరోరా అవార్డును అందుకున్నారు. రిమోట్ సెన్సింగ్, ఇమేజ్ ప్రాసెసింగ్, ల్యాండ్ కవర్ మ్యాపింగ్ ఎర్త్ సైన్సెస్ రంగాల్లో మనోజ్ అరోరా విశేషమైన సేవలను అందిస్తూ పలు విజయాలను సొంతం చేసుకున్నారు. ఈ రంగాల్లో ఆయన చేసిన సేవలకు గుర్తింపు భాస్కర్ అవార్డును అందజేస్తున్నామని ఇండియన్ సొసైటీ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ప్రకటించింది. ఇప్పటి వరకూ ఈ అవార్డును ప్రస్తుత ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్, మాజీ ఛైర్మన్లు డాక్టర్ రాధాక్రిష్ణన్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శివన్ వంటి ప్రముఖులు అందుకున్నారు. మెషీన్ లెర్నింగ్ టెక్నిక్ లను ఉపయోగించి వివిధ రకాల రిమోట్ సెన్సింగ్ డేటాల ద్వారా కచ్చితమైన ల్యాండ్ కవర్ సమాచారాన్ని గుర్తించడంలో డాక్టర్ మనోజ్ అరోరాకు మంచి అనుభవం ఉంది. కొండ చరియలు విరిగి పడే అవకాశమున్న ప్రమాదకర జోన్లను సరైన సాంకేతికతతో ముందుగానే గుర్తించడంలో ఆయన నిష్ణాతునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఛార్ధామ్ రైల్వే ప్రాజెక్టు, డ్రోన్ సర్వేల్లో జియో స్పేషియల్ పద్ధతులను ఉపయోగించి ఎంతో పేరు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ వీసీ మనోజ్ కుమార్ అరోరాను అభినందించారు. దూరదృష్టి గల నాయకునిగా, నిబద్ధత గల పరిశోధకునిగా అభివర్ణించి, డాక్టర్ మనోజ్ నాయకత్వంలో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ రీసెర్చ్ ఇంటెన్సిటివ్ యూనివర్సిటీగా మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో విశేషమైన సేవలందించిన ప్రముఖులతో పాటు తనకు కూడా ప్రతిష్టాత్మకమైన భాస్కర్ అవార్డు లభించడం ఆనందంగా ఉందని వీసీ మనోజ్ కుమార్ అరోరా పేర్కొన్నారు. తన గురువులు, విద్యార్థులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నానని డాక్టర్ మనోజ్ కుమార్ పేర్కొన్నారు.

అవార్డును అందుకుంటున్న వీసీ మనోజ్ కే ఆరోరా